01ATP17F_01ATP17F.qxd 17-01-2026 PM 11:05 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 18 జనవరి 2026 పేజీలు : 04


# కళాకారులను ప్రోత్సహించి...కళను కాపాడుతాం

- కళాకారులకు ప్రత్యేక కాలనీలు, కళా నిలయాల నిర్మాణానికి కృషి చేస్తా
- గోరంట్లలో జరిగిన కళోత్సవం కార్యక్రమంలో... పురం ఎంపి పార్థసారధి హామీ
- పాల్గొన్న రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం సురేష్
- చరిత్రకారుడు మైనాస్వామి ఆధ్వర్యంలో...విశ్వంభరా కల్చరల్ సొసైటీ నేతృత్వంలో రెండు రోజుల కార్యక్రమాలు ముగింపు



మాట్లాడుతున్న ఎంపి పార్థసారథి

**గోరంట్ల, జనవరి 17 ప్రభాతవార్త**

హిందూపురం పార్లమెంట్ పరిధిలో అర్హులైన కళాకారులందరికి ప్రభుత్వం నుంచి అవసరమైన ప్రోత్సాహం అందించడానికి కృషి చేస్తానని హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బి.కె పార్థసారథి హామీ ఇచ్చారు. గోరంట్ల పట్టణంలోని ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్‌లో రెండు రోజులపాటు జరిగిన గోరంట్ల కళోత్సవం ముగింపు సభ లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. విశ్వం భర కల్చరల్ సొసైటీ మరియు రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి ఆధ్వర్యం లో చరిత్ర కారుడు మైనాస్వామి అధ్యక్షతన శనివారం జరిగిన ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ కళాకారులకు ప్రత్యేక కాలనీలు ఏర్పాటు విష యం, కళా నిలయం నిర్మాణం వంటి వాటికి సంబంధితులతో మాట్లాడ˘తానని ఎంపి చెప్పారు. కళలకు కళాకారులకు ఆదరణ తగ్గుతుం డడం పట్ల పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. అంతరించిపోతున్న కళలను తిరిగి ప్రజలకు చేరువ చేయడం కోసం కళానిలయాలు అవసరమని చరిత్రకా రుడు మైనాస్వామి విజ్ఞప్తి చేశారు. పేద కళాకారులకు పింఛన్లు ఇచ్చే విషయం పరిశీలించాలని ఆయన కోరారు. గోరంట్లలో నిత్యం సాంస్కృతిక కార్యక్రమా లు కొనసాగడానికి మరియు రానున్న ఉగాది సందర్భంగా ప్రతిభా పురస్కారాలను ఇవ్వడానికి తాను ముందుండి పనిచే స్తానని రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు జిఎం సురేష్ పేర్కొన్నారు. ఒడిగే పల్లి సర్పంచు నరసిం హమూర్తి పౌరాణిక పద్యాలు పాడారు. తెలుగుదేశం నాయకులు అశ్వర్థరెడ్డి, దేవా నరసింహులు, ఉత్స వ నిర్వాహకులు నాగభూ షణ, రామాంజ నేయు లు, ఉపాధ్యాయులు జగదీష్, శేఖర్, తేజ తదిత రులు సభలో మాట్లాడారు. చెక్కభజన, కోలాటం, విరాటపర్వం, తప్పెట్లు, భరత నాట్యం, కూచిపూడి ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.



కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వాలి

- ప్రతి గ్రామంలో శ్మశానవాటికలు ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలి...లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి - 23న మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా 10వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ... నియోజకవర్గ అధికారులకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశాలు



పాల్గొన్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర టౌన్ జనవరి 17 ప్రభాతవార్త.**

మడకశిర నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నియోజకవర్గంలోని 5 మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఆర్.ఐలు, సర్వేయర్లు, ఏపీఓలకు స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, సత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆదేశించారు. మడకశిరలోని క్యాంపు కార్యాలయంలో శనివారం 5 మండలాల అధికారులతో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లతో కలిసి సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గవ్యాప్తంగా పేదవా రు, అర్హత ఉన్నవారు ఎంత మందికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి? ఎంత మందికి కొత్త స్థలాలు ఇవ్వాలి? ఎంత మందికి ఇవ్వడానికి అవకాశం ఉంది? కొత్తవారికి స్థలాలు ఇవ్వడానికి స్థల సేకరణ ఎలా చేయాలి? అనే అంశాలన్నిం టిపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈనెల 23న యువమంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని మడకశిర నియోజకవర్గవ్యాప్తంగా 10వేల మంది అర్హులకు ఇళ్ల పట్టాలు పంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అర్హుల పేర్లు ఎలాంటి తప్పులు లేకుండా..అదేవిధంగా ఇళ్ల పట్టాల్లో సరిహద్దులు, కొలతలు కూడా ఎలాంటి తప్పులు లేకుండా పట్టాలు సిద్ధం చేయాలని అధికారు లకు ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ల పట్టాల పంపిణీ ఒక పండుగ వాతావరణంలో జరగాలని, దీనికి అనువైన ఏర్పాట్లు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో పేదల ముఖా ల్లో చిరునవ్వులు నింపేం దుకు ముఖ్యమంత్రి చంద్రబా బు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ లు చేస్తున్న కృషికి ఇళ్ల పట్టా ల పంపిణీ కార్యక్రమం అద్దం పట్టేలా ఉండాలని అధికా రులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అన్ని వర్గాలకు అవసరమైన విధంగా శ్మశానవాటికలు ఏర్పాటు చేసేందుకు కూడా అధికారులు దృష్టిపెట్టాలని ఆదేశించారు. స్థల సేకరణ చేసి, ప్రతి గ్రామంలో అన్ని వర్గాలకు శ్మశాన వాటికలు కేటాయించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అధికారులు దీనిపై కసరత్తు చేయాలని సూచించారు.

# జగన్ పై నిప్పులు చెరిగిన మంత్రి సవిత

- అభివృద్ధి పైన డిబేట్‌కు సిద్ధం అంటూ సవాల్



మాట్లాడుతున్న మంత్రి సవిత

**పరిగి,జనవరి 17(ప్రభాత వార్త):**

పరిగి మండలం లోని బీచిగానిపల్లి గ్రామం నుంచి పాత్రగాని పల్లి గ్రామం వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీచిగానిపల్లిలో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడాతూ . సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోనూ, నియోజక వర్గంలోనూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీచిగానిపల్లిలో ఉపాధి హామీ పథకం కింద రూ.4 కోట్లతో 56 పనులు చేశామన్నారు. రూ.76 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. తాగునీటి కల్పనకు మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించామన్నారు. రూ.2 కోట్లు వెచ్చించి బీసీ హాస్టల్ ను నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే బీసీ, ఎస్సీ హాస్టళ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు అమలు చేశామని, సంక్షేమంతో పాటు సంపద సృష్టిస్తున్నామని, ఉపాధి కల్పిస్తున్నామని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్నామన్నారు. విషం కక్కడం మానుకో జగన్ అయిదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే చేసి చూపించామని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు సమర్త నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి జగన్, ఆయన పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. రప్పా..రప్పా... అంటూ అధికారులను, కాంట్రాక్టర్లను, పెట్టుబడిదారులను కూడా బెదిరిస్తున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ బెదిరిపోరన్నారు. వారు ఎంతరెచ్చగొట్టినా, కూటమి ప్రభుత్వం సంయమనం పాటిస్తోందన్నారు. ఇప్పటికైనా జగన్ పద్దతి మార్చుకోవాలని, కూటమి ప్రభుత్వం విషం కక్కడం మానుకోవాలని, అభివృద్ధికి సహకరించాలని మంత్రి సవతి హితవు పలికారు. సొంత కార్యకర్తలనే వేధించిన చరిత్ర నీది అప్పులు, జింక, పశు మాంసాల పేరుతో సొంత కార్యకర్తలపైనే కేసులు పెట్టి వేధించిన చరిత్ర నీదని మాజీ మంత్రి ఉష్రశ్రీ చరణ్ పై మంత్రి సవిత ఫైరయ్యారు. అయిదేళ్లలో కళ్యాణదుర్గంలో చేసిన అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని, డేట్ చెప్పు వస్తానని మంత్రి సవిత సవాల్ విసిరారు. 18 నెలల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలోనూ, బీచగానిపల్లిలో చేపట్టిన అభివృద్ధిపైనా చర్చకు రెడీ అని స్పష్టంచేశారు. వలస పక్షుల మాటలను పెనుకొండ నియోజక వర్గ ప్రజలు పట్టించుకోరన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ న్ గోవిందరెడ్డి, సర్పంచ్ బాలాజీ, శాసనకోట వెంకటేష్, జిల్లా యువత ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, సోమప్ప, తిలక్, మారుతీ ప్రాసాద్,మండల తహసీల్దార్ హసీనా సుల్తానా, ఎంపీడీఓ రెడ్డప్ప,పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో బీచిగానిపల్లి వాసులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న మంత్రి సవిత

# టిడిపి జిల్లా తొలి కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చ



జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి జిల్లా నేతలు

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యులు తొలిసారి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. శనివారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఇతర కమిటీ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిటీ సభ్యులంతా పరిచ యం చేసుకున్న తర్వాత పలు కీలక అంశాల గురించి చర్చిం చారు. ఇందులో ముందుగా ఈనెల 18న జరగనున్న తెలుగు దేశం పార్టీ వ్యవస్థాప కులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాల గురించి చర్చించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని ప్రాంతాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఆదేశించారు. పార్టీలో కిందిస్థాయి కార్యకర్త దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి, ఏపి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఎలాంటి కార్యక్రమం చేపట్టాలన్నది సభ్యుల అభిప్రా యాలను అధ్యక్షుడు తెలుసుకున్నారు. ఆ తర్వాత అనంతపురము పార్లమెం టు కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం గురించి చర్చించారు. ప్రతినెల 1వ తేదీన నిర్వహించే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ కార్యవర్గ సభ్యులు వారి వారి వార్డు/గ్రామం పరిధిలో అర్హులైన వారికి పెన్షన్లను స్వయంగా పాల్గొనాలని, పార్టీని మరింత బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అని టిడిపి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణకుమార్, వి.జి. లాలెప్ప, వేలూరు రంగయ్య, బండి ఆదినారాయణ, తూమాటి ప్రసాద్, బర్ది వలి, కె.బి. మర్రిస్వామి, కార్యా లయ కార్యదర్శి తాజుద్దీన్, మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమార స్వామి నాయుడు, అధికార ప్రతినిధులు కేశవరెడ్డి, హె.డి. కొల్లపురప్ప, ఖాజా హుస్సేన్, కాయల అనిల్ కుమార్ యాదవ్, ఆనంద్, భూలక్ష్మి, కార్యనిర్వ హక కార్యదర్శులు కంఠాదేవి, చింబిలి ప్రసాద్ నాయుడు, బోయ కవిత, ఆనంద్ గోపాల్, జి.రవి, విజయలక్ష్మి, కార్యదర్శులు షమీర్ సాబ్, వేణుగోపాల్, దేవికాదేవి, చాకలి ప్రకాశ్‌లు పాల్గొన్నారు.

హిందూ ముస్లిం మతసామరస్యానికి ప్రతీక

# హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజి స్వామి ఉరుసు

- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



స్వామి వారికి చద్దర్ తీసుకు వస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ

**శింగనమల జనవరి 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జరుగుతున్న హజరత్ సయ్యద్ సాలార్ మసూద్ గాజి ఉరుసు హిందూ ముస్లిం మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆమె ఆత్మ రామ దేవాలయం వద్ద నుండి స్వామివారికి చద్దరు తీసుకొని టిడిపి నాయకులు. కార్యకర్తలు. అభిమానులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పవిత్ర ఉత్స వాల సందర్భంగా శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఉరుసు ఉత్స వాలకు వివిధ రాష్ట్రాల నుంచి ఇతర జిల్లాలనుంచి హాజరవుతున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించిన అధికారులకు కమిటీ నిర్వాహకులకు ఆమె అభినందించారు. ప్రజల మధ్య సోదరభావాన్ని బలపరిచే ఈ ఉరుసు వేడుకలు,శింగనమలలో శాంతి సహనాల పరంపరను ప్రతిఫలిస్తున్నాయని అని అన్నారు.మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జరగనున్న ఈ ఉరుసు సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కానుండగా, దర్గా కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు గారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి. టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు. బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి. ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ. టిడిపి పార్టీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎమ్ ఆదినారాయణ. టిడిపి పార్టీ అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి మట్లగొంది అనిల్ కుమార్ యాదవ్. దళిత సంఘనాయకుడు చిన్న ఆంజనేయులు. టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బీసీ సెల్ బండి పరుశురాం. బండమీద పల్లి చంద్రరాయుడు. అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ జిల్లా నాయకులు తాండ శ్రీనివాసులు. నియోజకవర్గ బీసీ సెల్లు అధ్యక్షులు బెస్త నారాయణస్వామి. గ్రామ కమిటీ అధ్యక్షులు వీరాంజనేయులు గారు. చిన్న జలాలపురం సుధాకర్. డీలర్ సత్యనారాయణ. రాజబాబు. బోయ నరేష్. ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.



మసూద్ గాజి స్వామి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

# ఐక్యంగా ముందుకెళ్దాం.. పార్టీ జెండాను మరోమారు ఎగురవేద్దాం

- కార్యకర్తల సమావేశంలో నేతల పిలుపు







మాట్లాడుతున్న రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి , వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త**

ఐక్యంగా కలిసి వెళ్దామని రానున్న ఎన్నికల్లో వైసిపి జెండా మరో మారు ఎగురవేద్దామని పార్టీ శ్రేణులకు నేతలు పిలుపు నిచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగ త నిర్మాణ కార్యక్రమంలో భాగంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామి˘రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైసిపి టాస్క్‌ఫోర్స్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, పార్టీ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి (సమన్వయం)వజ్రభాస్కర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. కూటమి దౌర్జన్యాలను ప్రశ్నిస్తున్న వైసిపి శ్రేణులపై అక్రమ కేసులు బనా యించి వేదిస్తు న్నారన్నారు. అయితే అక్రమ కేసులకు ఎవరు భయపడవద్దని వైసిపి అధికారంలోకి రాగానే అక్రమ కేసులన్నింటినీ ఎత్తివేస్తామని భరోసా కల్పించారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దామని, అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిద్దామని పిలుపునిచ్చారు. వైసిపి ఓడిపోయిన 11 స్థానాలకు పరిమితమైన ప్రజల పక్షాన పోరాడుతూనే ఉందన్నారు. మూడు పార్టీలు జత కట్టినా నేటికీ వైసిపికి, పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వారు భయపడ్డారంటే పార్టీ ఎంత బలంగా ఉందో గుర్తుంచుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికా రాన్ని రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని గెలవాలను కుంటు న్నారని, ప్రజా మద్దతుతో వాటన్నింటినీ తిప్పి కొట్టి పార్టీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. గత ంలో ఎన్నికల ముందు వచ్చిన వారికే ప్రాధాన్యత లభించిందని, వచ్చే ఎ న్నికల్లో అధికారంలోకి వస్తే కష్టపడే కార్యకర్తలకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతేకా కుండా ప్రస్తుతం సంస్థాగత కమిటీలను నియమించడం జరుగు తోందని కష్టపడే వారికి పార్టీ కోసం పని చేసిన వారికి కమిటీలలో ప్రాధాన్యత కల్పిం చి క్యూఆర్ కోడ్ గుర్తింపు కార్డులను ఇవ్వడం జరుగుతోం దన్నారు. వైసిపి అధికారంలోకి అధికారంలోకి రాగానే కార్డు ఉన్నవారికే పార్టీ పదవులతోపాటు వారి ఆర్థిక భరోసాకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా భీమా సౌకర్యంతోపాటు వారి పిల్లల ఉన్నత విద్యకు ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నామన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో పోరాడుతున్నామని, ప్రాణాలు ఫణంగా పెట్టి అయినా రానున్న ఎన్నికల్లో పార్టీ గెలిపించుకుని పోయిన చోటనే అధికారాన్ని దక్కించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై వజ్రభాస్కర్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.


అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అక్రమాలు - దౌర్జన్యాలు, భూకబ్జాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - సీపీఐ నేతలు డిమాండు

కూటమి పాలనలో దళితులకు రక్షణ కరువు 4 >>


# 23న పెద్దారెడ్డి ఇంటిని ముట్టడిస్తాం



మాట్లాడుతున్న టిడిపి కౌన్సిలర్లు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 17 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్‌లో వున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటిని ఈ నెల 23న ముట్టడిస్తామని టిడిపి కౌన్సిలర్లు పేర్కొన్నారు. జె.సి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి రెండు కుటుంబాలు కలిసి బలాబలాలు తేల్చుకుందామని మీ కుటుంబంలోని వారు తమ కుటుంబంలోని వారు తలబడుదామని అందుకు అధికారుల అనుమతి తీసుకోవాలని ప్రకటించిన నేపథ్యంలో టిడిపి కౌన్సిలర్లు తీవ్రంగా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి గత ఐదేళ్లల్లో తాడిపత్రి మున్సిపాలిటీని భ్రష్టు పట్టించాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నామని పేర్కొన్నారు. ఎన్నికల తరువాత జరిగిన ఘర్షణలో పెద్దారెడ్డి ఆయన కుమారులు తాడిపత్రి వదిలి పారిపోయారని అది మరిచిపోయి జె.సి ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి మీ కుటుంబంలోని వారు మా కుటుంబంలోని వారు వచ్చి తలబడదామని ఎవరి బలాబలాలు ఏమిటో తెలిసిపోతుందని ప్రకటించారని తాడిపత్రిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఈ నెల 23వతేదీన పెద్దారెడ్డి నివాసాన్ని ముట్టడిస్తామని అప్పుడు ఎవరి బలాబలాలు ఏమిటో తెలిసిపోతుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు షెక్షావలి, తలారి అరుణ, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, మల్లికార్జున, సుశీలమ్మ, రేష్మాపర్వీన్, అబ్దుల్ రహీం, గద్దం లక్ష్మీ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**ఏఎస్‌పిని కలిసిన టిడిపి కౌన్సిలర్లు :**



ఏఎస్‌పికి వినతిపత్రం అందచేస్తున్న టిడిపి కౌన్సిలర్లు

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిడిపి కౌన్సిలర్లు ఏఎస్‌పి రోహిత్‌కుమార్‌చౌదరిని కలిసి వినతిపత్రం అందచేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ అనుచితంగా ప్రవర్తించాడని పెద్దారెడ్డిపై ఈ నెల 22వతేదీలోపు చర్యలు తీసుకోకపోతే 23న టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పెద్దారెడ్డి ఇంటిని ముట్టడిస్తామని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీకి ప్రతిష్టాత్మకమైన గవర్నెన్స్ నౌ-ఆరో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అవార్డు రావడం గర్వకారణం

### - ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో



ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

సాంకేతికతను అందిపుచ్చుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా ఆర్టీసి ముం దుకు వెళ్తోందని కడప ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీకి ప్రతిష్టాత్మకమైన గవర్నెన్స్ నౌ-ఆరో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు రావడం పై ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలరావు కృషి తోనే ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు సాధించడంలో ముఖ్యపాత్ర పోషించార న్నారు. ఆర్టీసీ చైర్మన్, జోనల్ చైర్మన్‌లు, అధికారులు సూపర్వైజర్లు సిబ్బం ది ప్రజలకు అంకిత భావంతో సేవలం దిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ ద్వారా ప్రజలకు మరింత సేవలందిస్తామని పూల నాగరాజు తెలిపారు.

## డిఎ అరియర్స్ జమ చేయడంలో గందరగోళాన్ని ప్రభుత్వం సరి చేయాలి - యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప అధ్యక్షతన యూటీఎఫ్ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశమునకు రాష్ట్ర కార్యదర్శి ఎన్ దేవేంద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎస్‌వివి రమణయ్య హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప మా ట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన డిఏ అరియర్స్ చాలా గందరగోళానికి దారితీసింది. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులకు సూచనలు చేసి ప్రతి ఒక్కరికి డిఏ అరియర్స్ వారి ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా ధ్యక్షులు రామప్ప చౌదరి, సరళ, కోశాధికారి రాఘవేంద్ర జిల్లా కార్యదర్శులు అర్జున్, ప్రమీల, సంజీవ్ కుమార్, శేఖర్, చంద్రమోహన్, రామాంజనేయులు, ఓబులేసు ఆడిట్ కమిటీ కన్వీనర్ గంగాధర్, రాష్ట్ర కౌన్సిలర్లు గోవిందరాజులు, లింగమయ్య పాల్గొన్నారు.

## కరువు భత్యం బకాయిల చెల్లింపులో సాంకేతిక లోపాలను సరిచేయండి - ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త



వినతిపత్రం అందజేస్తున్న ఎస్టియు నేతలు

కరువు భత్యం చెల్లింపులో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బం దులను తొలగించి ప్రతి ఉద్యోగికి కరువు భత్యం బకాయిలు అందే లా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు జిల్లా ఉప ఖజానా శాఖాధికారి బీ.రాణీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 2018, 2019 సంవత్సరాలకు సంబంధించిన డిఏ బకాయిల చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కానీ వివిధ సాంకేతిక కారణాలతో జిల్లా వ్యాప్తంగా చాలా మండలాలలో సిపిఎస్ ఉద్యోగులకు కరువు భత్యం బకాయిలు ఖాతాల్లో జమ కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద నపు ప్రధాన కార్యదర్శి సూ ర్యుడు, రాష్ట్ర కౌన్సిలర్ నాగభూషణ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్, ఎస్టియు నాయకులు రామాంజనే యులు, మృత్యుంజయ, రమేష్, వన్నూరప్ప, రామచంద్ర ,ఓబయ్య ,సూర్య ప్రకాష్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాప్‌పై దాడిచేసిన నింధితులకు 14 రోజుల రిమాండ్

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో



నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

జిల్లా కేంద్రంలోని నంబూరి వైన్ షాప్‌పై దాడి చేసి, నిప్పంటించి రూ.3 లక్షలు ఆస్తి నష్టపరిచిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి 14 రోజుల రిమాండ్ నిమిత్తం జిల్లా జైలుకు తరలించినట్లు నాల్గవ పట్టణ సి.ఐ జగదీష్ తెలిపారు. ప్రధాన నిందితుడైన మోహన్ కుమార్, ఇతని తమ్ముడు అఖిల్ కుమార్, ఇతని స్నేహితుడైన బాబా ఫక్రుద్దీన్‌లను అరెస్టు చేసిన నాల్గవ పట్టణ పోలీసులు

**అరెస్టయిన నిందితుల పూర్తి వివరాలు :** అనంతపురంలోని లక్ష్మీనగర్‌కు చెందిన దొండ్లగు మోహన్ కుమార్, అఖిల్ కుమార్ (మోహన్ కుమార్ తమ్ముడు), కళావతి కొట్టాలకు చెందిన బాబా ఫక్రుద్దీన్ గాబరా (అఖిల్ కుమార్ స్నేహితుడు) ఈ ముగ్గుర్ని ఈరోజు అనంతపురం ఎక్సైజ్ కోర్టులో హాజరు పరిచామన్నారు. ఈ ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ జడ్జి హారిక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ ముగ్గురు నిందితులను జిల్లా జైలుకు తరలించామని సి.ఐ తెలిపారు.

## నేడు అనంతపురంలో "కాసేపు నవ్వుకుందాం" పుస్తక ఆవిష్కరణ సభ

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో



కాసేపు నవ్వుకుందాం పుస్తకం ఇమేజ్

రక్తదాన ఉద్యమ నిర్మాత, ప్రతిభా రాజీవ్ పురస్కార్ గ్రహీత, మానవత కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి రచించిన 14వ పుస్తకం "కాసేపు నవ్వుకుందాం" పుస్తక ఆవిష్కరణ సభ ఈనెల 18న ఆదివారం ఉదయం 11 గంటలకు ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ఆడిటోరియం వేదికగా నిర్వహిస్తున్నారు. పద్మ భూషణ్, శాంతా బయోటెక్ అధినేత డా.వర ప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా ఆర్ఎఫ్ ఏకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి అధ్యక్షతన సభ జరుగుతుంది. పుస్తక ఆవిష్కర్తగా యుపిఎస్సి మాజీ సభ్యులు వై. వెంకట్రామిరెడ్డి అతిథులుగా పుస్తక ఆవిష్కరణ సభ జరగనున్నదని సభకు పుర ప్రముఖులు, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, మానవత సంస్థ మిత్రులు పాల్గొన్నారని మానవతకో కన్వీనర్ సలీం మాలిక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## డిఏ బకాయిల వ్యత్యాసాలు సవరించాలి : ఆపస్

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన కరువు భత్యం బకాయిల చెల్లింపుల్లో సాంకేతిక కారణాల వలన తీవ్ర అసమానతలు నెలకొన్నాయని ఆపస్ నేతలు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ కొంతమందికి మాత్రమే 2018-19 సంబంధించిన డీఏ బకాయలు పూర్తిగా చెల్లించగా, ఇదే అర్హత ఉన్న కొంతమందికి ఒక విడత మాత్రమే పడింది. మిగిలిన వాళ్ళకి ఒక విడత కూడా పడలేదు, సబ్మిట్ చేసిన బిల్లులు 2022 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌లో ఖజానా శాఖలో బిల్లులు రిజెక్ట్ అయి సిఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో కూడా రిజెక్ట్ అయినవి బిల్లుల్లో మళ్లీ సబ్మిట్ చేసే దానికి అవకాశం లేక బిల్లులు సబ్మిట్ చేసే దానికి తక్కువ సమయం ఉండడం వలన చాలామంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు డిఏ బకాయిలు అందలేదు. కావున సిఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో రీ సబ్మిట్ చేయడానికి అవకాశం కల్పించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు అందరికీ డిఏ బకాయిలు అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## మరుగుదొడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ

ఆత్మకూరు జనవరి 17 ప్రభాతవార్త



మరుగుదొడ్లుకు భూమిపూజ చేస్తున్న తహశీల్దార్,తెదేపా నాయకులు

స్వచ్ఛ భారత్ పథకం కింద మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం కోసం తహశీల్దార్ లక్ష్మినాయక్,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భ ంగా తహశీల్దార్ మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో మరుగుదొడ్ల సమస్య ఉందని ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లగా స్వచ్ఛ భారత్ పథకం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం కోసం 15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. స్వచ్ఛ భారత్ పథకం నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీతకు అధికారులు,ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భారీ పరిశ్రమల డైరెక్టర్ వెంకట నారాయణ,మండల యూత్ లీడర్ సుబ్బర హరి,నియోజకవర్గ వాల్మీకి సాధికారత అధ్యక్షుడు కందుల ఓబుళపతి,మండల కన్వీనర్,మండల తెదేపా నాయకులు రవీంద్రరెడ్డి,పలమాసి సూరి, అక్కులప్ప, అద్దెప్ప, తిక్కస్వామి,లక్ష్మిదేవి, మల్లన్న,రవి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## దిగుమర్రిలో ఉపాధి హామీ పనులపై విచారణ

నార్పల, జనవరి 17 ప్రభాతవార్త

నార్పల మండలం దిగుమర్రిలో ఉపాధి హామీ పథకం పనులపై ఏపిడి చెన్నకేశవులు, ఎంపీడీవో మమతా దేవి, ఏపీవో రామారావులు ఉపాధి హామీ పనుల పై విచారణ నిరహిం చారు. ఉపాధి హామీ పథకంలో పనికి రాని వారికీ కూలీ చెల్లించారని అవినీత జరిగిందని కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్థులు ఫిర్యాదు చేశారని ఎంపిడిఓ మమతాదేవి తెలిపారు. దింతో ఈ విషయంపై గ్రామంలో శనివారం విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. కొత్తగా నియమించిన ఫీల్డ్ అసిస్టెంట్ కేవలం రెండు వారాలు మాత్రమే పని పెట్టారని, 1లక్ష 60 వేల రూపాయలు కూలీలకు చెల్లించరన్నారు. తాము గ్రామ సభ ఏర్పాటు చేసి కూలీలను విచారణ చేసామన్నారు. తాము నిర్వహించిన విచారణ నివేదిక జిల్లా కలెక్టర్ కు పంపుతామని ఎపిడి చెన్నకేశవులు తెలిపారు.

## భూవివాదంపై తహసీల్దార్ ఎదుట బాధితుల ఆవేదన

గార్లదిన్నె, జనవరి 17,ప్రభాతవార్త : ముకుందపురం గ్రామానికి చెందిన బోయ నాగన్నకు సర్వే నంబర్ 5881లో 1974లో ప్రభుత్వం 5 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ భూమి తమదేనంటూ శకుంతలమ్మ 2022 లో ఆర్డీఓ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఇరువురి వాదనలు విన్న ఆర్డిఓ అనంతరం ఫీల్డ్ స్థాయిలో పరిశీలన చేసి వాస్తవంగా ఎవరు పొసిషన్‌లో ఉన్నారో నిర్ధారించి రీ-అసైన్‌మె ంట్ చేసి మ్యూటేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ నేపథ్యంలో మిగిలిన భూమిలో దౌర్జన్యంగా చీని చెట్లు నాటి, ఈ భూమి మాది, మీకు ఏముంది అంటూ నాగన్న కుమారుడు, తల్లిపై దాడి చేసినట్లు బాధితులు ఆరోపించారు. తహసీల్దార్, ఎస్సైలు పలుమార్లు హెచ్చరించినప్పటికీ సెలవు రోజులను ఆసరాగా చేసుకుని అక్రమంగా చెట్లు నాటినట్లు తెలిపారు. ఈ ఘటనలతో తీవ్ర మనోవేదనకు గురైన బాధితుడు తహసీల్దార్ కార్యాలయం వద్ద మాకు న్యాయం చేయండి మేడం అంటూ పురుగుల మందు త్రాగేందుకు ప్రయత్నించాడు. వెంటనే అక్కడున్న స్థానికులు అప్రమత్తమై మందు డబ్బాను పక్కకు తీసుకుని అతడిని నిలువరించారు. దీంతో పెను ప్రమాదం తప్పింది...



భూవివాదంపై తమ గోడు తహసీల్దార్‌కు వివరిస్తున్న బాధితులు.

## వాల్మీకి సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించింది?: విజయేంద్ర.



బళ్లారి జనవరి 17 ప్రభాతవార్త:

వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు సంబంధించి ఈరోజు బళ్లారిలో కలకలం రేగింది. సిద్ధరామయ్య, కాంగ్రెస్ ప్రభుత్వం వాల్మీకి సమాజానికి చేసిన కృషి ఏమిటి? బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఎమ్మెల్యే బి.వై. విజయేంద్ర ప్రశ్నించారు. ఈరోజు బళ్లారిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో ఆయన మాట్లాడారు. గత బిజెపి ప్రభుత్వ హయాంలో, మాజీ యడియూరప్ప రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాల్మీకి జయంతికి సెలవు ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో మన వాల్మీకి వర్గానికి న్యాయం జరగలేదని శ్రీరాములు యడియూరప్పతో అన్నారు. తరువాత, వాల్మీకి జయంతిని ప్రకటించి, సెలవు ఇచ్చిన తర్వాత, తాను వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌ను కూడా స్థాపించామని తెలియజేశారు. శ్రీరాములు మరియు జనార్ధన రెడ్డి ఇక్కడ మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బసవరాజ్ బొమ్మాయి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాల్మీకి కమ్యూనిటీ మరియు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లను 3 నుండి 7 కి పెంచారని ఆయన వివరించారు. తన ఆరోగ్యం బాగాలేకపోయినా, ఈ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో పాల్గొనడానికి ఇక్కడికి వచ్చానని ఆయన అన్నారు. మొసలి కన్నీరు కార్చే పని..సిద్ధరామయ్య, వాల్మీకి కమ్యూనిటీకి మీ సహకారం ఏమిటని ఆయన సవాలు చేశారు. రాష్ట్రానికి ఎటువంటి సహకారం లేదు; ఆ సమాజానికి ఎటువంటి సహకారం లేదు. నేడు కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కార్చిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. యల్లాపూర్‌లో ఒక దళిత మహిళ దారుణంగా హత్యకు గురైంది. దానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయలేదని ఆయన ఆరోపించారు. హిందూ వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం.. మంగళూరులో దేశద్రోహులు హత్యకు గురైతే, సిద్ధరామయ్య ప్రభుత్వం 25 లక్షలతో వస్తుంది. అయితే, మంగళూరులో మన హిందూ కార్యకర్తల హత్యకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వదని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఇది హిందూ వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారాయి. అందుకే దేశద్రోహులు, హంతకులు విచ్చలవిడిగా తిరుగుతున్నారు. వారికి తగిన గుణపాఠం నేర్పే పని మనం చేయాలని ఆయన అన్నారు. శ్రీరాములు జనార్దన రెడ్డి పాదయాత్ర గురించి ఆలోచించారు; మనలో ఎవరూ వ్యతిరేకం కాదు. కోర్ కమిటీ సభ్యుల అభిప్రాయాన్ని కేంద్ర హైకమాండ్‌కు తెలియజేశాను. రాబోయే రోజుల్లో పోరాటాన్ని ప్లాన్ చేస్తామని; మన కేంద్ర నాయకుల సూచనల మేరకు పాదయాత్రను ఎక్కడి నుంచి ప్రారంభించాలో ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఆర్. అశోక్, మాజీ ముఖ్యమంత్రి, ఎంపీ బసవరాజ్ బొమ్మాయి శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు చలవాడి నారాయణస్వామి, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎంపీ గోవింద కరజోల్, మాజీ మంత్రి బి. శ్రీరాములు, శాసనమండలిలో ప్రతిపక్ష చీఫ్ విప్ ఎన్. రవికుమార్, ఎమ్మెల్సీ సభ్యుడు సి.టి. రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వి. సునీల్ కుమార్, పి. రాజీవ్, ఎమ్మెల్యే జి. జనార్దన రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ మోకా, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సభ్యులు, మాజీ మంత్రులు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఆఫీస్ బేరర్లు, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కోడిపందాలపై పోలీసుల మెరుపు దాడి - 12 అరెస్ట్, నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

### ముదిగుబ్బ మండలంలో అక్రమ జూదంపై కఠిన చర్యలు

ముదిగుబ్బ జనవరి 17:( ప్రభతవార్త

సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు అక్రమంగా నిర్వహిస్తున్నారనే సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో 12 మంది సభ్యులను అరెస్ట్ చేసి, రూ.32,810 నగదు మరియు 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నా రు.నిందితులు తాము కోడిపందాల్లో పాల్గొనలేదని చేతులు కడుక్కొని తప్పించుకోడానికి ప్రయత్నించినా, పోలీసుల అప్రమత్తతతో విఫలమయ్యా రు. డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు, దాడి సమయంలో పట్నం పోలీస్ స్టేషన్ ఎస్సై అర్షద్ నేతృత్వంలో ప్రత్యేక బృందం సమన్వయంగా పనిచేశా రని. కోడిపందాలు, జూదం వంటి అక్రమ కార్యకలాపాలు గ్రామీణ ప్రాంతా ల్లో సామాజిక దుష్ప్రభావాలకు దారితీస్తాయని, ఇలాంటి కార్యకలాపాలపై పోలీస్ శాఖ ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు.అదేవిధంగా, నాగిరెడ్డిపల్లి గ్రామంలో డిఎస్పీ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి, ఎస్సై అర్షద్ కూడా పాల్గొని, శాంతిభద్రతలు, మహిళల భద్రత, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాల్సిన అవసరం, అక్రమ కార్యకలాపాల నివారణలో ప్రజల పాత్రపై అవగాహన కల్పించారు.పోలీస్ - ప్రజల సహకారంతోనే గ్రామాల్లో శాంతి, భద్రత మరింత బలోపేతం అవుతుందని డిఎస్పీ తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

ముదిగుబ్బ, జనవరి 17 ప్రభాతవార్త



రాయల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మండలకేంద్రంలోని ముదిగుబ్బలో శనివారం శ్రీకృష్ణదేవరాయల 556 జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో కృష్ణదేవ రాయల చిత్రపటాన్ని ఏర్పాటుచేసిపూలమాలలు వేసిఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు శ్రీకృష్ణదేవ రాయల పరిపాలనను కొనియాడారు. ఆయన పాలనలో ప్రజలు సుభిక్షంగా జీవించారని నేటికీ ఆయన పరిపాలన ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. జయంతి సందర్భంగా ప్లాస్టిక్ నిషేధి ద్దాం ప్లాస్టిక్ వద్దు పేపరే ముద్దు అనే నినాదంతో ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పేపర్‌తో తయారు చేసిన సంచులను పలువురికి అంద జేశారు. అలాగే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తున్న బాలకృష్ణ పలువురికి వైద్య పరీక్షలుఉచితంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బలిజ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కదిరిలో ఘనంగా శ్రీకృష్ణ దేవరాయ 556వ జయంతి వేడుకలు

కదిరి, జనవరి 17 ప్రభాతవార్త



శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాల వేసి నివాలులు అర్పిస్తున్న రాయల్స్ పీపుల్ ఫ్రంట్ నాయకులు

కదిరి పట్టణంలో శ్రీకృష్ణ దేవరాయ 556వ జయంతి వేడుకలను రాయల్స్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపకులు తిరుమల శెట్టిరెడ్డి శేఖర్ రాయల్ ఆదేశాల మేరకు నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ యూత్ వింగ్ కన్వీనర్ లక్ష్మణ్‌కుటాల మాట్లాడుతూ.. శ్రీకృష్ణ దేవరాయల జయంతి ఉత్సవాలను ఊరూరా, వాడవాడలా జనవరి 17 నుంచి ఫిబ్రవరి 16 వరకు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులోభాగంగానే కదిరిలో నిర్వహించామన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు కులాలు, మతాలు, వర్గాలకు ప్రాంతాలకు అతీతంగా స్వర్ణయుగ పరిపాలన అందించారని, అలాంటి వ్యక్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వం స్పందించి అధికారికంగా నిర్వహించాలని లేని పక్షంలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ తరుపున ప్రజా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, సుబ్బరామయ్య, ప్రశాంత్, విశ్వనాథ్, మధు, శివశంకర్‌రెడ్డి, మంజునాథ్, గణేష్, తలుపుల రామాంజినేయులు, తలుపుల సుధాకర్, బలిజకులస్తులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయం వద్ద టీటీడీ గోపూజ

ఆత్మకూరు, జనవరి 17 ప్రభాతవార్త



ఫోటో రైట్ అప్ ఏటీకే 2 గోవుకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మండల కేంద్రమైన ఆత్మకూరులో గల ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద శనివారం సాయంత్రం గోపూజ నిర్వహి ంచారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ధార్మిక ఉపన్యాసాలు నిర్వహించి, గోపూజ చేశారు. ఈ సందర్భంగా ధార్మిక ఉపన్యాసకుడు రేనాటి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయులకు తల్లి తర్వాత గోవు ఆ స్థానాన్ని పొందిం దని, గోవును పెంచడం బరువైన కారణంగా మానవ జీవితం దుర్భరంగా తయారైందని పేర్కొన్నారు. గోసంపద విరివిగా ఉంటే వాతావరణ సమతుల్య త సిద్ధిస్తుందని సకాలంలో వర్షాలు రావడానికి ఇదొక కారణం అవుతుం దన్నారు. గావో విశ్వస్యమాతరః మన గోవు ప్రపంచానికే తల్లి అని గోసంపద అభివృద్ధి చెందితే నేలతల్లి సారవంతమవుతుందన్నారు. మహారాష్ట్రలో డాక్టర్ పాలేకర్ ఒక దేశీయ గోవు ఉంటే 30 ఎకరాలు ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చునని శాస్త్రీయంగా నిరూపించారు. వ్యవసాయం వృద్ధి చెందా లంటే గోసంపదతోనే సాధ్యమవుతుందని, గోవును బరువుగా భావించకుండా ప్రతి ఒక్కరూ గోవును పెంచే యోచన చేయాలన్నారు. గోవును అపహరి ంచినా బాధించిన మనకు బాధలు తప్పవని మన పురాణాలు సూచించా యన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొని గోపూజ నిర్వహించి ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయంలో ధార్మిక ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డా. కేశవులుకు జాతీయ అవార్డు

హిందూపురం జనవరి 17 ప్రభాతవార్త



అవార్డు అందుకుంటున్న డాక్టర్ కేశవులు

హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి రిటైర్డ్ సూపరిటెండెంట్, ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కేశవులుకు జాతీయస్థాయి అవార్డు లభించింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తా నగరంలో ఈనెల 16 నుంచి 20 తేదీ వరకు ఐ.ఎ.పి.ఇండియన్ అకాడమీ అఫ్ పీడియాట్రిక్స్ (అఖిల భారత చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య)వారి 63 వ జాతీయ సదస్సులో జరుగుతోంది. మూడు దశాబ్దాలుగా చిన్నపిల్లలకు అందిస్తున్న వైద్య సేవలకు గుర్తింపుగా డాక్టర్ కేశవులు జనవరి 16న ఐ ఎ పి ప్రెసిడెంట్ అప్రిసియేషన్ అవార్డు అందుకున్నారు. పలువురు డాక్టర్లు, వివిధ వర్గాల ప్రముఖులు జాతీయ అవార్డుకు కేశవులు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు.

## మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ యూనివర్సిటీచే సర్టిఫికెట్స్

అనంతపురం కల్చరల్, జనవరి 17 ప్రభాతవార్త



సర్టిఫికెట్లను పంపిణీ చేసిన ఎస్కే యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ బి.అనిత

అనంతపూర్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఆదివారం గోసేవ, నారాయణ సేవ, తులసి, ఉసిరి, వినాయక చవితికి మట్టి విగ్రహాల కార్యక్రమం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి శ్రీవారి సేవకుల కు ఎంజిజిపి ఇండియా ఫౌండేషన్ వారిచే శనివారం ఎస్కే యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ బి.అనితకి సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ.. సేవ చేసినందుకు మమ్మల్ని గుర్తించి సర్టిఫికెట్ అందజేసిన లాంటి ఫౌండేషన్ వారికి అలాగే వైస్ ఛాన్సలర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. సర్టిఫికెట్స్ అందుకున్న వారిలో ప్రసాద్, నాగరాజు, మురళి, మహేష్, శివ, ముఖేష్, ఓపిరెడ్డి, హనుమంతు తదిత రులు అందుకున్నారు.

## 19న ఘనంగా వేమన జయంతి వేడుకలు

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో



వేమన పోస్టర్

వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలోని 125 పాఠశాలలు, విద్యాసంస్థలను ఎంపికచేసుకొని విద్యార్థులకు వేమన పద్యపో టీలను నిర్వహిస్తున్నట్లు వేమన పౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి తెలిపారు. ఆయా పాఠశాలలకు 3 మెమెంటోలు, 5 వేమ న పుస్తకాలు, 10 ప్రశంసాపత్రాలు, వేమన చిత్రపటం అందజేయడం జరుగుతుందన్నారు. జనవరి 19న వేమన జయంతి సందర్భంగా విద్యార్థులకు బహు మతులు ఆ పాఠశాలలో అందచేస్తారన్నారు. వేమన పౌండేషన్ వేమన పుస్తక ప్రచు రణలు, సదస్సులు, పద్యగానాలు తదితర కార్యక్రమాలు కొనసాగి స్తుందని వేమన పౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత వైస్ ఛాన్సలర్ ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు.

## కరువు భత్యం బకాయిల చెల్లింపులోని లోపాలను సరి చేయండి - ఏపీటీఎఫ్

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త



సిహెచ్ రాణికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కరువు భత్యం బకాయిల చెల్లింపులో ఎదురవుతున్న ఇబ్బందులను సాంకేతిక సమస్యలను పరిష్కరించి ప్రతి ఉద్యోగి ఉపాధ్యాయుడు కరువు భత్యం బకాయిలు అందుకునేలా చర్యలు చేపట్టాలని ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు కేనరేష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు ముఖ్య నాయకులు కలిసి జిల్లా ఉప ఖజానా శాఖ అధికారి సిహెచ్ రాణికి వినతి పత్రం అందజేసి సమస్యను వివరించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు రామకృష్ణ, సూర్యనారాయణ, రంగనాయకులు, రాష్ట్ర కౌన్సిలర్లు పుల్లయ్య, జే.వెంకటేషులు, శివారెడ్డి, మదన్మోహన్, ఓబులేసు, సూరి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ లక్ష్మినారాయణ, సీనియర్ నాయకులు గురురాజు, నాగేంద్ర ప్రసా ద్, తిప్పేస్వామి, ఎస్ ఓబన్న, నాగరాజు, ఎల్లప్ప, గోవర్ధన్, ఆంజనేయ లు, పర్వతయ్య, వన్నూరప్ప మోహన్ రెడ్డి, పవన్ కుమార్, రావు, రాజే ంద్ర, నాగభూషణ, కలిముల్లా, నరసింహామూర్తి, వాసు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సాల్మన్ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### - రెడ్ బుక్ రాజ్యాంగమంటే హత్యలు చేయడమేనా..? సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న జేపిసి రాష్ట్ర అధ్యక్షులు తదితరులు

దళిత మందా సాల్మన్ హత్యకు పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మంద సాల్మన్ దారుణ హత్యను ఖండిస్తూ.. కుల, ప్రజా సంఘాల ఆధ్వర్య ంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా గురుజాల నియోజక వర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన దళిత మంద సాల్మన్ ను టిడిపికి చెందిన వారు అత్యంత కిరాతకంగా దాడి చేసి చంపారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి దళిత, గిరిజనులపై విచ్చలవిడిగా దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెట్రేగిపోతున్నాయని వాటికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర కార్యదర్శి శిరిపాల అంజి.పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు, మానవ హక్కుల పరిరక్షణ వేదిక టివి రెడ్డి, జేఏసీ నాయకులు రామకృష్ణ, నారాయణస్వామి, ఈశ్వరయ్య, రామాంజనేయులు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ సయ్యద్ సాలార్ మసూద్‌గాజి అజ్మీర్ దర్గా ఉరుసులో ముతవల్లిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు





రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షుడు కే.ఏం. షకీల్ షఫీ ముఖ్య అతిథిగా హాజరైన దృశ్యం

శింగనమల, జనవరి 17 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలో వెలసిన హజరత్ సయ్యద్ సాలార్ మసూద్‌గాజి అజ్మీరి (ర.అ) దర్గా ఉరుసు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజ రైన రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హాజ్ కె.యం.షకీల్ సఫీకి దర్గా ముతవల్లి ముల్లా అరిఫ్, పెద్ద మస్జిద్ ముతవల్లి అడ్వకేట్ రఫీ, యాడికి దర్గా ముతవల్లి షేక్షావలి, పకీర్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇషాక్ అడ్వకేట్, ఖబరస్తాన్ మేనేజర్ బాబాజీ, షేక్ నూర్ బాబా, షేక్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ జాతర

పామిడి, జనవరి 17 ప్రభాతవార్త



శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ అమ్మవార్లు

పట్టణ శివారు ప్రాంతంలోని కొం దూరు రోడ్డులో వెలసిన శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ 18వ జాతర ఈనెల 19వ తేదీ నుండి మూడు రోజులు జరుగు తుం దని ఆలయ అర్చకులు నాగన్న నేడొక ప్రకటలో తెలిపారు. సోమవారం శ్రీ అంకాలమ్మ శ్రీ కుంటెమ్మ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజల అనంతరం గ్రామోత్సవం, మంగళవారం జాతర, పాలపళ్ళ రాతిదూలపు పోటీలు, బ్రహ్మంగారి చరిత్ర, పౌరానిక నాటక ప్రదర్శన, బుధవారం న్యూ కేటగిరి రాతిదూలపు పోటీలు విజేతలకు బహుమతుల అందజేత అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని మరింత సమాచారం కోసం సెల్.9642578133ను సంప్రదించాలని కోరారు.

04ATP17_04ATP17.qxd 17-01-2026 PM 10:52 Page 1



# అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అక్రమాలు - దౌర్జన్యాలు, భూకబ్జాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - సీపీఐ నేతలు డిమాండు

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్ శాసన సభ్యులు, తన అనుచర వర్గం భూ దందాలు, దౌర్జన్యాలు మితిమీరి పోయాయని అరికట్టడంలో రెవిన్యూ, పోలీసు యంత్రాం గం విఫలం చెంది నందుకు నిరసనగా శనివారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి కార్యాలయ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా నుద్దేశించి సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ నియోజక వర్గం ఏర్పడినప్పటి నుంచి పలువురు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, 2024 శాసనసభ ఎన్నికల్లో దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. ఆయన వ్యక్తిగతంగా ప్రజలకు పెద్దగా పరిచయం లేకపోయినప్పటికీ, తెలుగుదేశం పార్టీపై, ఆ పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడుపై ఉన్న విశ్వాసంతో ప్రజలు ఆయనకు మద్దతు ఇచ్చి గెలిపించారని గుర్తు చేశారు. అయితే ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు ఆయన ప్రవర్తన ప్రజలను తీవ్రంగా నిరాశపరిచేలా ఉందన్నారు. రోజూ దౌర్జన్యాలు, భూకబ్జాలు, బెదిరింపులు, నిత్య వసూళ్లతో అనంతపురం అర్బన్ నియోజక వర్గాన్ని అవినీతికి కేంద్రంగా మార్చారని ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులకంటే రౌడీషీటర్లు, హత్యలు- దోపిడీలకు పాల్పడిన నేరచరిత్ర కలిగిన వ్యక్తులే తిరుగుతూ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తన బినామీ గంగారాం ద్వారా మాఫియా తరహా పాలనను అమలు చేస్తున్నారని విమర్శించారు. అలెగ్జాండర్ హోటల్ మేనేజర్ ఉచితంగా గదులు ఇవ్వలేదన్న కారణంతో దాడి చేయడం, కళ్యాణదుర్గం రోడ్డులోని శ్రీ సాగర్ బార్‌పై స్వయంగా ఎమ్మెల్యే దాడి చేసి సిబ్బందిని భయబ్రాంతులకు గురిచేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. అదేవిధంగా జనశక్తినగర్‌లో మగ్బూల్ బాషాకు చెందిన 9.5 సెంట్ల స్థలం, సోమనాథనగర్‌లో బుడబు డకల వారికి చెందిన 3.5 ఎకరాల భూమి, జడ్జి రామచంద్ర గారికి చెందిన 2 ఎకరాల భూమి, రిటైర్డ్ తహసీల్దార్ పగడాల మల్లికార్జునకు చెందిన 10 సెంట్ల స్థలం, సవేరా హాస్పిటల్ యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు వసూ లు చేయడం, బస్సుల పుల్లన్నకు చెందిన 80 సెంట్ల భూమి, బళ్లారి బైపాస్ లో బ్రాహ్మణులకు చెందిన 28 సెంట్లు, రాజీవ్ కాలనీలో 2.5 ఎకరాల భూమి, నారాయణ పురంలో స్వప్న కుటుంబీకుల 43 సెంట్ల స్థలం, మరణిం చిన పెద్ద నారప్ప భూమిని అక్రమ ంగా అనుచరుల పేర్లపై రిజిస్ట్రేష న్ చేయించడం వంటి అనేక భూకబ్జాలు జరిగాయని పేర్కొ న్నారు. శారదా నగర్‌లో గత 33 ఏళ్లుగా నివసిస్తున్న బ్రా హ్మణ కుటుంబానికి చెందిన కనకదుర్గమ్మ రోడ్డు ప్రమాదంలో మరణించిన అనంతరం, జీపీఏ ఉందని చెప్పి ఆ ఇంటిని కబ్జా చేసి, సీసీ కెమెరాలు పగలగొట్టి కుటుంబ సభ్యులపై దాడి చేసిన ఘటన అత్యంత అమానుషమని అన్నారు. అలాగే అష్ట హాస్పిటల్‌కు చెందిన విలువైన భూమిపై నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకుని, బలవంతంగా ప్రవేశించి సిబ్బందిపై దాడి చేసి తాళాలు వేసిన ఘటన కూడా జరిగిందన్నారు. ప్రజల మాన-ప్రాణాలు, ఆస్తులు కాపాడ తాను" అని చెప్పిన ఎమ్మెల్యే గత 20 నెలలుగా నగరంలో వరుస కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సాక్షి కార్యాలయం వద్ద భూమి, కృష్ణ స్కూల్ యాజమాన్య భూమి, సాయినగర్‌లోని ఆశ్రా ఐ క్లినిక్ షాపును డబుల్ రిజిస్ట్రేషన్ చేయించి దౌర్జన్యంగా తాళాలు వేయడం ఇందుకు నిదర్శనాలన్నారు. రుద్రంపేట బైపాస్‌లో ఎగ్జిబిషన్ నిర్వాహకుడు ఫకృద్దీన్‌పై దాడులు చేసి 20 లక్షల రూపాయలు ఇవ్వాలని బెదిరించడమే కాకుండా, నంబూరి వైన్స్ యజమాని వెంకటరమణను కూడా డబ్బులు లేదా షాపులో భాగస్వామ్యం ఇవ్వాలని బెదిరించిన విషయాన్ని బాధితులు స్వయంగా మీడియా ముందుకు వచ్చి వెల్లడించారని తెలిపారు.ఇన్ని ఘటనలు జరుగుతున్నప్పటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని, ప్రజల ప్రాణాలు-ఆస్తులు రక్షించాల్సి న బాధ్యత పోలీస్ శాఖదేనని స్పష్టం చేశారు. అందువల్ల అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులపై తక్షణమే చట్టపం మైన చర్యలు తీసుకోవాలని, భూకబ్జా ముఠాపై ఉక్కుపాదం మోపాలని, రౌడీ మూకలను జిల్లా బహిష్కరణ చేయాలని సీపీఐ అనంతపురం నగర సమితి డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మావతమ్మ, లింగమయ్య, బి.రమణయ్య, సంతోష్ కుమార్, కుల్లాయి స్వామి, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, అలీపీరా, ఎల్లుట్ల నారాయణస్వామి, రామాంజనేయులు, రాజు, శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి, అలాగే ఉమా మహేష్, మంజునాథ్, ఆనంద్, శ్రీనివాసు, యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నేతలు

# భూ సమస్యలు లేకుండా చేయడమా..? భూములే లేకుండా చేయడమా..?

## - వెనుకబడిన అభివృద్ధి ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వి.రమణ

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా నారావారిపల్లెలో ఏడాది కాలంలో భూ సమస్యలు లేని రాష్ట్రం గా తీర్చిదిద్దుతానని చెప్పిన మాటలలో నిజం ఎంత..? అని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.వి.రమణ ఒక ప్రకటనలో శనివారం అనుమానము వ్యక్తం చేశారు.

భూములు లేకుండా చేయటమా..? భూ సమస్యలు పరిష్కరించడమా అని ఆయన ఆరోపిం చారు. గతంలో వైసిపి ప్రభుత్వం రెవెన్యూ,భూ సమస్యల శాశ్వత పరిష్కా రం కోసం కేంద్రం సహకారంతో ..రీ సర్వే.. కార్యక్రమాన్ని చేపడితే భూము లన్నీ జగన్ స్వాధీనం చేసుకుంటాడని టీడీపీ దుష్ప్రచారం చేసింది అని ఆయన అన్నా రూ. తెలుగు దేశం పార్టీ ఎన్నికలలో లబ్ధి పొంది నేడు అదే భూ రీ సర్వే నిర్వహిస్తూ,పాత పాసు పుస్తకాల స్థానంలో కొత్త పాత పుస్తకాలు ముద్రించి కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొట్టి పంపిణీ చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు. పాసు పుస్తకాల తప్పుల తడకగా మార్చి పంపిణీ చేస్తూ, తగుదునమ్మా అని భూ సమస్యలే లేని రాష్ట్రంగా చేస్తానని చెప్పడం రాష్ట్ర ప్రజల చెవులలో పువ్వులు పెట్టడమే అని కెవి రమణ ఆరోపించారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పడము ..సీరియస్‌గా చెప్ప డం..సి ఏం చంద్రబాబు నాయుడుకి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన అన్నారు. బ్లాక్ చైన్ టెక్నాలజీతో రికార్డులకు రాజముద్ర అని ప్రజలకు అర్థం కాని భాషలో పాత సీసాలో కొత్త సారాయి నింపుతు న్నారు అని ఆయన విమర్శ చేశారు. మరో వైపు పి4 విధానంతో పేద లను బానిసలుగా మార్చే వ్యవస్థకు శ్రీకారం చుట్టి పిపిపి విధానంతో భూములతో పాటు, ప్రభు త్వ ఆస్తులు, విద్య, వైద్యాన్ని కూడా కారు చౌకగా అమ్మే సి కార్పొరేటర్ల నుండి కమిషన్లు పొందడానికి సిద్ధమైనారు అని ఆయన విమర్శించారు.


కే.వి.రమణ

# కూటమి పాలనలో దళితులకు రక్షణ కరువు

## - దళిత కార్యకర్త మంద సాల్మన్ హత్య అప్రజాస్వామికం
## - నిరసన కార్యక్రమంలో వైసిపి శ్రేణులు

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులకు రక్షణ లేకుండా పోయిందని వైసిపి నేతలు మండి పడ్డారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ పరిధిలోని పిన్నెల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దళిత కార్యకర్త మంద సాల్మన్ హత్యను నిరసిస్తూ నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

కార్యక్రమంలో మాజీ మంత్రి సాకే శైలజానాథ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ.. వైసిపి దళిత కార్యకర్త సాల్మన్ హత్య అప్రజాస్వామికం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట దళితులపై దాడులకు పాల్పడుతూనే ఉన్నారని వారు విమర్శించారు. సామాన్య కార్యకర్త అయిన సాల్మన్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేక హత్య చేయడం కూటమి నేతల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాలు వదిలి వెళ్లిన సాల్మన్ కుటుంబీకులకు ఆరోగ్యం బాగోలేకపోతే చూసేందుకు గ్రామానికి రాగా అతనిపై పాశవికంగా దాడిచేశారని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. అయితే తిరిగి అతనిపైనే కేసులు నమోదు చేయడం రెడ్ బుక్ రాజ్యాంగా పాశవిక పాలన నిదర్శనం అన్నారు. డా.బి ఆర్. అంబేద్కర్ రాజ్యాం గం ద్వారా దళితులకు హక్కులు కల్పిస్తే రెడ్‌బుక్ రాజ్యాంగంలో దళిత హక్కులు కనుమరుగు చేయడమే కాకుండా ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోతోందని మండి పడ్డారు. వైసిపి అధికారంలోకి రాగానే వీటికి మూల్యం చెల్లిం చుకోక తప్పదని వారు హెచ్చ రించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల మూరు శ్రీనివాసరెడ్డి, డిప్యూ టీ మేయర్ వాసంతి సాహిత్య, నగరాధ్యక్షులు చింత సోమశేఖ ర్‌రెడ్డి, అనుబంధ సంఘాల జి ల్లా నగర అధ్యక్షులు సైఫుల్లా బేగ్, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీదేవి, పసలూరు ఓబు లేసు, సాకే చంద్రలేఖ, వైసిపి రాష్ట్ర నేతలు మిద్దె కుళ్లా యప్ప, పెన్నోబిళేసు, ఎగ్గుల శ్రీనివాసులు, జానీ, తలారి వెంకటేష్, శంకరయ్య, అశోక్, అనిల్‌కు మార్‌గౌడ్, శ్రీనివాసులు, జావిద్, రాధకృష్ణ, రిజ్వాన్, మహిళ నేతలు రాధ యాదవ్, ఉషా, భారతి, శోభ, అనిషాల తోపాటు పలువురు కార్పొరేటర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసనన వ్యక్తం చేస్తున్న వైసిపి శ్రేణులు

# ఉరవకొండ డివిజన్‌లో 701 మెట్రిక్ టన్నుల కందుల కొనగోలు

## -కొనగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
## -సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త

వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లోని ఉరవకొండ, వజ్రకరూరు, విడప నకల్లు, గుంతకల్లు మండలాల్లో ఇప్పటివరకు 2,759 మంది రైతుల నుండి 701 మెట్రిక్ టన్నుల కందుల కొనగోలు జరిగిందని ఉరవకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న కందుల కొనగో లు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అమ్మకానికై రైతులు కొనగోలు కేంద్రానికి తీసుకొచ్చిన కందుల తేమ శాతం నిబంధనల మేరకు 12శాతంగా ఉందో లేదో పరిశీలించారు.

రైతులు తాము పండించిన కంది పంటను దళారులకు విక్రయించకుండా కొనగోలు కే ంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు నష్టపోకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కందులు క్వింటా ల్‌కు 8,000 రూపాయలు మద్దతు ధర ప్రకటించిందన్నారు. డివిజన్‌లోని ఉరవకొండ మండలంలో రిజిస్టర్ అయిన 79 మంది రైతుల నుండి (360 ఎకరాలు) 158 మెట్రిక్ టన్ను లు, వజ్రకరూరు మండలంలో రిజిస్టర్ అయిన 164 మంది రైతుల నుండి (775 ఎకరాలు) 167 మెట్రిక్ టన్నులు, విడపన కల్లు మండలంలో రిజిస్టర్ అం యిన 134 మంది రైతుల నుండి (755 ఎకరాలు) 9 మెట్రిక్ టన్నులు, గుంతకల్లు మండలం లో రిజిస్టర్ అయిన 214 మంది రైతుల నుండి (869 ఎకరాలు) 367 మెట్రిక్ టన్నులు కొనగోలు చేయడం జరిగిందని ఏడీఏ ఎస్.సత్యనారాయణ వివరించారు. ఆయన వెంట ఏఈవో భరత్‌రాజ్ ఉన్నారు.


కందులను పరిశీలిస్తున్న ఏడీఏ ఎస్ సత్యనారాయణ

# నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్ పూర్తీ..!

## - మూడు ట్యాంకులను పూర్తి స్థాయిలో నింపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు
## - వచ్చే వేసవిలో నీటి సమస్య ఉత్పన్నం కాదన్న డీఈఈ అంజుమన్ సఫ్రీన్
## - నీటి వృథాను అరికట్టడానికి పకడ్బందీ చర్యలు తీసుకొంటున్నామని వెల్లడి


పెద్ద సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో 14 అడుగులు నీరు ఉన్న దృశ్యం


బండ్ల చెరువులో 5 మీటర్లు నీరు ఉన్న దృశ్యం


రాయంపల్లి చెరువులో 4 మీటర్లు నీరు ఉన్న దృశ్యం


మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్

ఉరవకొండ, జనవరి 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని నింబ గల్లు గ్రామం వద్దగల సీపీడ బ్ల్యూ స్కీమ్‌లోని మూడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్ అధికారులు పూర్తి స్థాయిలో నీటితో నింపారు. తుంగభద్ర జలాశయం నుండి హెచ్ ఎల్‌సీకు గత ఏడాది జూలైలో నీటి విడుదల మొదలై నప్పటి నుండి మొద లైన సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోని నీటి పంపింగ్ శనివా రం వరకు నిరాట ంకంగా కొనసాగింది. ఒకవైపు సమ్మర్ స్టోరేజీల ట్యాంకు లను నింపుకొం టూనే మరొకవైపు పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజూ, రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఉరవకొండ డీఈ ఈ అంజుమన్ సఫ్రీన్ విలేఖరులతో మాట్లాడుతూ సీపీడబ్ల్యూ స్కీమ్‌లోని పాత పెద్ద చెరువు పూర్తి నీటి నిలువ సామర్థ్యం 15 అడుగులు కాగా 14 అడుగులు, బండ్ల చెరువు పూర్తి నీటి నిలువ సామర్థ్యం 6 మీటర్లు కాగా 5 మీటర్లు, రాయంపల్లి చెరువు పూర్తి నీటి నిలువ సామర్థ్యం 5 మీటర్లు కాగా 4 మీటర్లు నింపడం జరిగిందన్నారు. వచ్చే వేసవిలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నా మన్నారు. ముఖ్యంగా ఉరవకొండలో నీటి వృథాను అరికట్టడానికి పకడ్బందీ చర్యలు చేపడు తున్నామన్నారు. ప్రతి కుళాయికు ట్యాపులు బిగించు కునేలా సిబ్బంది ద్వారా ప్రచారం చేయిస్తూ నీటి విడుదల సమయంలో వార్డులో పర్యటిస్తున్నామన్నారు. ప్రజలు విలువైన తాగునీటిని రోడ్లపైకి, డ్రైనేజీల్లోకి వదలకుండా కుళాయిలకు ట్యా పులు బిగించుకొని ఎంత అవసరమో అంత నీటిని మాత్రమే వినియోగించుకోవాలని డీఈఈ సూచించారు.

# ఆరోగ్యకరమైన సమాజం మనందరి లక్ష్యం కావాలి

## - మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి - కిమ్స్ సవేరా హాస్పిటల్ ఉచిత గుండె కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన

పామిడి, జనవరి 17 ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన సమాజం మనందరి లక్ష్యం కావాలని మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని పాళ్యం గ్రామం నందు మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్ వారు ఉచిత గుండె కంటి వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాళ్యం నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్యాలను కాపాడు కోవాలని సూచించారు. సర్పంచు రామాం జనేయులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుని ముందుకు సాగాల్సి న అవసరం ఎంతైనావు ందన్నారు. కిమ్స్ సవేరా హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ ఆదికేశవులు, డాక్టర్ ఇర్ఫాన్ మాటా డుతూ ఆరోగ్యవంతంగా ఉండటం ద్వారనే ఎవరికి వారు తమ పనులను సులువుగా చేసుకుంటూ సంతోషంగా జీవనాన్ని కొనసా గిస్తారని తెలిపారు. అనంతరం గెండె, చాతినొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగటం, గుండెలో మంట కలుగటం, చాతి బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేకి కూర్చోవటం, కాళ్ళు వాపురావడం, చమటలు పట్ట డం వంటి సమస్యలతో సత మతమవు తు న్న 120 మం దికి వైద్యో సవ లను అందిం చారు. వైద్య శిభిరంలో టుడిఎ కో, ఈసీజీ, జీఆర్ బీఎస్, బిపి వంటి పరీక్షలు చేశారు. పరీక్షలు చేయించుకుని వైద్యసేవలను పొం దటానికి వచ్చిన ప్రజానికంతో వైద్యశిభిరం ప్రాంతం కిటకిట లాడగా ఉచిత గుండె కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన లభించినట్లైంది. ఈకార్యక్రమంలో కత్రిమల, పాళ్యంతండా సర్పం చులు చం ద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్ నాయక్, కిమ్స్ సవేరా హాస్పిటల్ కో-ఆ ర్డినేటర్ ఏకనాథ్, టుడిఎకో, ఈసీజీ టెక్నీషియన్లు భావన, చందన, నర్స్ మానస తదిత రులు పాల్గొన్నారు.


.ఉచిత గుండె కంటి వైద్యశిభిరానికి హాజరైన వైద్యులతో మాజీ ఎంపీపీ, సర్పంచులు

# శాస్త్రీయ పశుపోషణ పై అవగాహన - పశుఆరోగ్య శిబిరాలు

బుక్కరాయసముద్రం జనవరి 17 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19వ తేది నుండి 31 వరకు బుక్కరాయ సముద్రం,నార్పల మండలాల్లో జబ్బుచేసిన పశువులకు చికిత్సలతోపాటు గొర్రెలు,మేకలు,లేగదూడలు,పాడి పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ,వ్యాధి నిరోదక టీకాలు,శాస్త్రీయ పశుపోషణపై అవగాహన కల్పించబ డుతుందని డాక్టర్ ఏ.వి.రత్నకుమార్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల బుక్కరాయసముద్రం వారు ప్రతిక ప్రకటన విడుదలచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ బుక్కరాయసముద్రం మండలంలో 19వతేది చెదుళ్ళ,సిద్ధరాంపురం,20న గోవిందపల్లి, పసులూ రు,21 జంతు లూరు, దండువారిపల్లి,22 నీలాంపల్లి,దయ్యాలకుం టపల్లి,23 రెడ్డిపల్లి, వెంకటాపురం,24 వడియంపేట,కేకేఅగ్రహారం,26 కొర్రపాడు, బుక్కరాయ సముద్రం,27బి.కొత్తపల్లి,బొమ్మలాటపల్లి,28 పొడ రాళ్ళ, చెన్నంపల్లి,29న రేగడికొత్తూరు గ్రామాల్లో వైద్యశి రాలు నిర్వహించబ డును. అదేవిధంగా నార్ప ల మండలంలో 19వతేదిన చామలూరు ,బొంద లవాడ, 20న నడిమి దొడ్డి,సిద్ధరాచెర్ల,21 గడ్డంనా గపల్లి,బండ్లపల్లి,22 కేశేపల్లి,గుం జేపల్లి,23 దుగుమర్రి,24 గూగూడు,హెచ్ సోదనపల్లి,26 నార్పల,బి. పప్పురూ,27 గంగనపల్లి,28 రంగాపు రం,29 నాయనపల్లి,30 వెంకటాం పల్లి,గ్రామాల్లో శిబిరాలు నిర్వహించబడును ఈ అవకాశాన్ని పశుపో షకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.


I వైద్యాధికారి ఏవి రత్నకుమార్

# కబాడి పోటీలను ప్రారంభిస్తన్న అహుడా చైర్మన్ టిసివరుణ్ జనసేన ఆధ్వర్యంలో అట్టహాసంగా కబ్బాడి పోటీలు

అనంతపురం వైద్యం జనవరి 17 ప్రభాతవార్త

అనంతపురం నారాయణపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన నగర కార్యదర్శులు వల్లం శెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తుల కబడ్డీ పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్ టాస్ వేసి, కూతకు వెళ్లి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ముందుగా ఆయన ఈ పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన 25 కబడి జట్ల కెప్టెన్లు, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. సంక్రాంతి పండుగ ఇంకా ముగియలేదని.. నారాయణపురం పంచాయతీలో ఆ సందడి ఇంకా కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎప్పుడు క్రీడలకు ప్రాధాన్యత ఉంటుందని, ఆ దిశగా జనసేన పార్టీ నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ లు ఇంత భారీ స్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. విజేతలకు భారీ నగదు ప్రోత్సా హం అందిస్తుండడం పట్ల వరుణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీలను జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు పర్యవేక్షించగా.. టీ.సి.వరుణ్ నారాయణపురం గ్రామ పెద్దలు, కూటమి నేతలు, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పోటీలను వీక్షించారు. ఆదివారం కూడా ఈ పోటీలు కొనసాగు తాయని నిర్వాహకులు రమణ లాల్ స్వామి రాయల్ తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు ఇండ్ల కిరణ్ కుమార్, సిద్ధా జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శి లు సంపత్, నగర సహాయ కార్యదర్శి ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యుడు సంతోష్, వీర మహిళలు అనసూయ, దాసరి సరిత, శైలజ, మంజుల, శరణ్య, నారాయణపురం గ్రామ పెద్దలు బళ్లారి తిరుపతయ్య, పెండ్యాల వెంకటప్ప, ఎత్తు రాజుల ప్రసాద్, వల్లం శెట్టి నాగరాజు, బళ్లారి వెంకటేశు, కంట సతీష్, కంఠ సుధాకర్, మామిళ్ళ రాము, పూలశెట్టి నారాయణస్వామి, పూల శెట్టి గణేష్, పావురాల బాబు, యనముల నాగార్జున, చాకలి జగన్, .ఆరిఫ్, అజయ్, సునీల్, బళ్ళారి తిలక్, మరియు నారాయణపురం గ్రామ యూత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కురుబ సంఘం ఆధ్వర్యంలో హరికి ఘన సన్మానం

## కనకదాసు క్యాలెండర్ ఆవిష్కరణ

ఆత్మకూరు జనవరి 17 ప్రభాతవార్త

సైబర్ సెక్యూరిటీ విద్యా, నైపుణ్యాభివృద్ధి రంగంలో విశిష్ట సేవ అందించినందుకు ప్రపంచవ్యాప్తంగా ఈసీ కౌన్సిల్ ద్వారా ప్రధానం చేయబడుతున్న ఈసీ కౌన్సిల్ సర్కిల్ ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డు 20252026 సంవత్సరము గాను ఆత్మకూరుకు చెందిన సుబ్బర హరికృష్ణకు వరించింది.సాఫ్ట్వేర్ రంగంలో ప్రపంచ స్థాయిలో సైబర్ సెక్యూరిటీ విభాగంలో ఉత్తమ ప్రతిభావంతుడుగా రాణించి గ్లోబల్ అవార్డు గ్రహీత సుబ్బర హరికృష్ణ యువతకు ఐకాన్ గా మారడం ఆనందదాయకమని కురుబ సంఘం నాయకులు కనకదాసు ఉపాధ్యాయ సంఘం నాయకులు పేర్కొన్నారు శనివారం మండల కేంద్రం ఆత్మకూరులో మండల కురువ సంఘం కనకదాసు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత సుబ్బర హరికృష్ణకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం నాయకులు ఉపాధ్యాయులు నీలకంఠ, మారెన్న ,బ్రహ్మానంద కురుబ సంఘం నాయకులు నారాయణప్ప ఓబులపతి,పెద్దయ్య తదితరులు మాట్లాడుతూ ఆత్మకూరుకు చెందిన కురుబ సుబ్బర హరికృష్ణ ప్రపంచ స్థాయికి ఎదగడం కురువ సంఘానికి గర్వకారణమన్నారు. ఎంతో మందికి డబ్బు ఉండొచ్చు ,పేరు ఉండొచ్చు కానీ, ఇతరులకు సహాయం చేసే గుణం కొందరికి మాత్రమే ఉంటుంది.అందుకు ఆదర్శం మన హరికృష్ణ అన్నారు.మంచి అవకాశాలు ఉన్నా వాటిని వదిలి యువతకు ఉద్యోగాలు ఇప్పించాలన్న ఉద్దేశంతో సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి బీటెక్ విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి దాదాపుగా రెండు వేల మంది యువతకు పైగా ఉద్యోగాలు ఇప్పించి వారి జీవన శైలిని మార్చడం గర్వకారణం అన్నారు. తల్లిదండ్రులకు సంఘానికి గ్రామానికి ప్రపంచ స్థాయిలో పేరు తేవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. సూక్ష్మ చిన్న పరిశ్రమల రాష్ట్ర డైరెక్టర్ వెంకటనారాయణ మాట్లాడుతూ సుబ్బర హరికృష్ణ ఒక సంఘ సభ్యుడే అయినా బడుగు బలహీన వర్గాలకు సహాయం చేయగల వ్యక్తి అందుకే ఈయన అన్ని కులాల వారు ఆత్మీయులుగా భావించే అభినందనలు తెలుపుతారన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయ రంగ ప్రవేశం చేసి ప్రజలకు తమ వంతు సేవలో అందించాల్సి న అవసరం ఉందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ప్రపంచ స్థాయిలో మరిన్ని ఉన్నత స్థానాలు పొందాలని కోరారు. అనంతరం హరికృష్ణ కు పూలమాలలు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం కనకదాసు క్యాలెండర్ ని విడుదల చేశారు. . ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సుబ్బర హరికృష్ణ మాట్లాడుతూ నా వంతు బాధ్యతగా కుల మతాలు లేకుండా అందరూ నా వాళ్లే అన్న స్వభావంతో పని చేస్తానని, గ్రామం పట్ల గ్రామ ప్రజల పట్ల ఏ సమస్య వచ్చినా నా వంతు బాధ్యత వహిస్తానని,నా ఎదుగుదలకు నా సంఘం నా ఆత్మీయులు వెన్నెముకగా ఉండడంతో ఉన్నత స్థాయిని సాధించగలిగాను అన్నారు. ఈ ప్రోత్సా హంతో మరింత కష్టపడి ఇంకా ఉన్నత స్థానాలు సాధిస్తా యువతకు నా వంతుగా ఉద్యోగాలు కల్పిస్తున్నానని పేర్కొన్నారు.


సుబ్బర హరికృష్ణ ను సన్మానం చేస్తున్న దృశ్యం

# ఎస్పీ చేతులు మీదుగా ఆరా ఇగ్నైట్స్ ట్రస్ట్ లోగో ఆవిష్కరణ

కళ్యాణదుర్గం టౌన్ , జనవరి 17, ప్రభాత వార్త సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేదలకు విద్య, వైద్యం రంగాల్లో అండగా నిలవాలని సంకల్పంతో ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ తన ప్రస్థానం ఘనంగా ప్రారంభించింది. శనివారం అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ కుమార్ చేతుల మీదుగా కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన యూనియన్ బ్యాంక్ ఉద్యోగి లోకేష్ నెలకొల్పిన ఈ ట్రస్ట్ లోగోను ఆవిష్కరించారు. ఈ ట్రస్ట్ ఎంతో మంది పేదలకు సేవలందించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ట్రస్టు లోగోను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్